Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం, నవంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 61 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar, ...da,
Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




# పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

## ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్

**ఆసిఫాబాద్, నవంబర్ 30**

ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్,



నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్,

▸▸తరువాయి 2లో



## రెండు రాంపుల నడుమ 'దారి' పంచాయతీ

- మావైపు నుంచి లారీలు తిప్పొద్దని చీమలపాడు గ్రామస్తుల ముకుమ్మడి
- హద్దులు దాటారు... గోతులు పెట్టారు.. ఇసుక తోడారని ఆరోపణ
- పోలీసుల దృష్టికి దారి గొడవ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో రెండు ఇసుక ర్యాంపుల నడుమ దారి గొడవ తలెత్తింది. వీరాపురం ర్యాంపుకు సంబంధించిన లారీలు తమ వైపు నుంచి నడవద్దంటూ చీమలపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో సీఐ రాజువర్మ, ఎస్‌ఐ నర్సిరెడ్డిలు సంఘటన ప్రాంతానికి వెళ్లి ఆరా తీశారు. చర్ల మండలంలో ప్రస్తుతం నడుస్తున్న వీరాపురం ఇసుక ర్యాంపు... త్వరలో ప్రారంభం కానున్న చీమలపాడు ఇసుక ర్యాంపు కమిటీల నడుమ దారి వివాదం తలెత్తింది. రెండు ఇసుక ర్యాంపుల వాళ్ళు కలిసి చర్చించుకొని దారి సమస్య పరిష్కరించుకోవాల్సి ఉండగా రెండు గ్రామాల ప్రజలు పంతాలకు, పట్టింపులకు పోవడంతో వివాదం ముదిరి చివరకు దారి పంచాయతీ పోలీసుల వరకు వెళ్ళింది.

2లో..

# రుణమాఫీపై కేసీఆర్, మోడీ చర్చకు సిద్ధమా



## రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

### ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు...

- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30 ):**

రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది,'' సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడిరచారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు.

▸▸తరువాయి 2లో

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు.



## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

### ఏఈఈ నిఖేష్ కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైనే

**హైదరాబాద్, నవంబర్ 30**

తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి.

▸▸తరువాయి 2లో



## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది.

2లో..

## పిఎల్‌జిఏ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో జరుపుకుందాం

### ప్రజలకు మావోయిస్టు పార్టీ పిలుపు



**స్టేట్ బ్యూరో,**

పిఎల్‌జి ఏ 24 వ వార్షికోత్సవాలను విప్లవత్సాహంతో జరుపుకోవాలని ప్రజలకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది. పీ.ఎల్.జీ.ఏ. 24వ వార్షికోత్సవాలను 2024 డిసెంబర్ 2 నుండి 8 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విప్లవోత్సాహంతో జరుపుకుందాం! ప్రజాపునాదిని, స్వీయాత్మక శక్తులను పెంచుకుందాం. పార్టీ, పీ. ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం, అభివృద్ధి చేద్దాం! విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'కగార్' విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొడుదాం! 2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.ఏ.

2లో..





## డీప్ ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

### డీప్ ఫేక్‌ల వల్ల విపరిణామాలు

### ఏఐ టెక్నాలజీని చెడుకోసం వినియోగిస్తున్నారు

- సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడుకుంటున్నారు
- కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి డీప్ ఫేక్ ల ఉపయోగం
- ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి
- డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు

**హైదరాబాద్, నవంబర్ 30 (**

మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను... ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి తెలిపారు... డీప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజర

దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను

వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల.

▸▸తరువాయి 2లో




## బంగ్లాలో ఇస్కాన్

**ఢాకా, నినాదం:**

ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

- హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్
- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

**హైదరాబాద్, నవంబర్ 30(నినాదం):**


గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు,



వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడిరచిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది.

▸▸తరువాయి 2లో

## 64లక్షల మందికి పింఛన్లు



### పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే

**5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం**

- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

02

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

### కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి

- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- రెడ్ అలర్ట్ ప్రకటన



02

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్‌తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హూస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 –రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## పి ఎల్ జి ఏ వార్షికోత్సవాలను విప్లవోత్సాహం తో జరుపుకుందాం



(ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం)కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ. వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా రాష్ట్రంలోని విప్లవ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. తెలంగాణలో శత్రువు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాల రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో భాగమైన పీ.ఎల్.జీ.ఏ. పార్టీ కమిటీలకు, శ్రేణులకు విప్లవ ప్రజానికానికి, సంఘాలకు, నాయకులకు, కార్యకర్తలకు, మిలిషియాలకు, అరెస్టు అయి భౌతికంగా, మానసికంగా వేధింపులను ధిక్కరించి, మొక్కవోని దీక్షతో దుర్భర జైల్ జీవితాన్ని అనుభవిస్తున్న విప్లవకారులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ మనస్ఫూర్తిగా విప్లవాభివందనాలు తెలియజేస్తున్నది. దేశ వ్యాప్తంగా విప్లవోద్యమ ప్రాంతాలంతటా కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థ సంఘటితపడి విప్లవోద్యమ ప్రాంతాలు దెబ్బతిని తాత్కాలికంగా వెనకంజ వేసిన మాట వాస్తవమే అయినప్పటికీ దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు పీడిత ప్రజలపై, ప్రత్యేకించి మహిళలపై, మత మైనార్టీలపై, దళితులపై, ఆదివాసీలపై దోపిడి దౌర్జన్యాలు, అణిచివేత తీవ్రమవుతూనే వున్నాయి. దోపిడి పీడనలు వున్నంత కాలం విప్లవాలను శాశ్వతంగా అణిచివేయడం అసాధ్యం. విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకాన్ని విఫలం చేద్దాం. ఆపరేషన్ కగార్ దాడిని ప్రతిఘటిస్తూ అసువులు బాసిన అమరుల త్యాగాలు, అసమాన ధైర్యసాహసాలు అనుసరణీయమైనది. అమరులు స్ఫూర్తితో దృఢంగా పోరాడుదాం. మన ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం సాధించిన విజయాల ఉత్సాహంతో 24వ పీ.ఎల్.జీ.ఏ. వార్షికోత్సవాలను జరుపుకుందాం. గెరిల్లా యుద్ధం ద్వారా కగార్ దాడులను తిప్పికొడుతూ మన పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను రక్షించుకుందాం. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించి అంతిమంగా సోషలిజాన్ని–కమ్యూనిజాన్ని సాధించే లక్ష్యంతో విప్లవోద్యమాన్ని పురోగమింప చేద్దాం.

# రుణమాఫీపై కేసీఆర్, మోడీ చర్చకు సిద్ధమా?



మొదటిపేజీ తరువాయి

2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిరచామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండిరచలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిరచాం," అని అన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం



వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడిరచారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0–5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్



చెన్నై,

ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

## 64లక్షల మందికి పింఛన్లు



**అమరావతి:** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు.

# డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..





మొదటిపేజీ తరువాయి

సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్ ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది. కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం. ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాలల బంద్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపుల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం విజయవంతంగా ప్రభుత్వ పాఠశాలల బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ మధ్యకాలం నుండి ప్రభుత్వ పాఠశాలలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తున్నాయని వారు అన్నారు. విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారు అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వలేకపోవడం వల్ల వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వలన నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదు దీనివల్లనే విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఫుడ్ పాయిజన్ లాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని మండిపడ్డారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద విద్యార్థుల పైన చిన్న చూపు వీడి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనటువంటి మెరుగైనటువంటి భోజన సదుపాయాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేకమైన ఉద్యమ కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్నాకొండ అదిత్య, అరవింద్, అభి, వంశీ, సాయి, ఏఐఎస్ఎఫ్జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తారణకొండ సాయిరాం మరియు నాయకులు శ్రీవర్ధన్ , రాజ్ కుమార్, సంతోష్, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో డిసిఎల్ అధికారిని నియమించాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రకటనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు పూర్తయిన నేటికీ డీసీఎల్ (కార్మిక శాఖ అధికారి) నియమించకపోవడం మూలంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కరీంనగర్ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు, కార్మికుల, యజమానుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసిఎల్ కార్మిక శాఖ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల కింద రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు అయ్యిందని, దాని నిర్మాణానికి స్థలం కూడా సేకరించారని కానీ నేటి వరకు దాని నిర్మాణం ప్రారంభించ లేదని, ప్రతి నెల వేలాది మంది కార్మికుల నుండి నిజమాన్యాలనుండి కోట్లాది రూపాయలు ఈఎస్ఐ స్కీముకు బదిలీ అవుతున్న ఇక్కడి కార్మికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం లేదని, వైద్యానికి హైదరాబాద్ వెళ్ళవలసిన దుస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించి కార్మికుల కుటుంబాలకు వైద్యం అందించాలని, జిల్లాలో కొత్తగా నెలకొల్పుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, ఎన్టిపిసి, సింగరేణి యాజమాన్యాలు కార్మికుల సంఘాలతో చేసుకున్న ఒప్పందాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఒప్పందాలను అమలు చేసే విధంగా యాజమాన్యాలను ఆదేశించాలని అన్నారు, పెండింగ్ లో ఉన్న కనీస వేతనాల జీవలను సవరించి నెలకు కనీస వేతనం 26 వేలుగా నిర్ణయిస్తూ వెంటనే కొత్త జీవోలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలుకు వెంటనే చర్యలు తీసుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, సహాయ కార్యదర్శి ఎం, రామాచారి,సిపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, వి, నాగమణి,జి, లక్ష్మారెడ్డి, ఎండి,కాజా, ఎస్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు




## హిందువులు తప్పనిసరిగా

# భవద్గీతను చదవాలి

### - భగవద్గీత పోటీలను విజయవంతం చేయాలి

### - విహింప ప్రఖండ సత్సంగ ప్రముఖ్ రవి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాకేంద్రంలోని ఆర్యవైశ్య భవనులో డిసెంబర్ 2న జరగబోవు శ్రీశ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా భగవద్గీతని ఖచ్చితంగా చదవాలన్నారు. మానవ జీవన విధానమును తెలియజేసే భగవద్గీతను పఠనం చేయడం వల్ల జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, సమస్యలను ఎదిరించి జీవనం కొనసాగించేలా భగవద్గీత మార్గదర్శనం చేస్తుందన్నారు. ముఖ్యంగా పిల్లలకు భగవద్గీతని నేర్పించాల్సిన అవసరం ప్రస్తుత సమాజంలో ఉన్నదని, అందుకోసమే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రవి తెలిపారు. పోటీలలో భాగంగా భగవద్గీతలోని 5వ అధ్యాయం కర్మ సన్యాసి యోగం శ్లోకాలు కంఠత చేయవలసి ఉంటుందని, ప్రాథమిక వర్గం 3,4,5 తరగతుల వారికి 1నుండి 10శ్లోకాలు, మాధ్యమికవర్గం 6,7 తరగతుల వారికి 1నుండి 17శ్లోకాలు ఉన్నతవర్గం 8,9,10తరగతుల వారికి 1నుండి 24శ్లోకాలు కఠస్తం చేయవలసి ఉంటుందని ఆయన వివరించారు. జిల్లాస్థాయి భగవద్గీత పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం, ప్రశంసాపత్రం అందించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. తదితర విషయాలకోసం 6305041237 నంబరులో సంప్రదించవచ్చునని బొమ్మకంటి రవి తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ముత్తారం.నవంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి రవి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య,అత్తే చంద్రమౌళి,మాజీ వైస్ చైర్మన్ సుదాటి రవీందర్రావు, మాజీ పాక్స్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య,మాజీ సర్పంచులు నూనె కుమార్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు

**ముత్తారం.నవంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ముత్తారం తహసిల్దార్ సుమన్ ఆధ్వర్యంలో శనివారము నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు తప్పవని, మూఢనమ్మకాలపై, ఆలయాల్లోకి నిషేధించడం, దళితులను చిన్న చూపు చూసి దూషించిన చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంఈఓ ఓదెలు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్, గిర్దావర్ రాజబాబు, భవానీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



## డిసెంబర్ 3 లోపు ఏ.ఎన్.ఎం, చౌకీదార్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

### - అంతర్గాం మండల విద్యాశాఖ అధికారి ఏకాంబరం






**పెద్దపల్లి , నవంబర్-29: ( ది క్రైమ్ న్యూస్ ):** డిసెంబర్ 3 లోపు ఏ.ఎన్.ఎం, చౌకీదార్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలని అంతర్గాం మండల విద్యా శాఖ అధికారి ఏకాంభరం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గాం మండలం లింగా పూర్ గర్ల్స్ హాస్టల్ నందు ఏ.ఎన్.ఎం, చౌకీదార్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఏం.ఎన్.ఎం పోస్టుకు ఇంటర్మీడియట్, ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన మహిళా అభ్యర్థి, చౌకీదర్ పోస్టుకు పదవ తరగతి పాసై, 25 సంవత్సరాల పైబడిన మహిళా అభ్యర్థి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆసక్తి అర్హత కలవారు డిసెంబర్ 3లోగా తమ దరఖాస్తులను కుందనపల్లి లోని కేజీబీవీ రామగుండంలో సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## కొలనూర్‌లో ఘనంగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు





**పెద్దపల్లి, నవంబర్ 30 ( ది క్రైమ్ న్యూస్ ):** స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కొలనూర్ గ్రామం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం రోజున మాజీ ఎంపీ. ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణి చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ పీ రాజయ్య గౌడ్ మాట్లాడుతూ ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో జిల్లా సెకండరీ ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు బుక్కులు పెన్నులు పంపిణి చేశారు .అంతకుముందు కొలనురు గ్రామం లోని హనుమాన్ టెంపుల్ లో వివేక్ వెంకటస్వామి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యల తో ఉండాలని ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని కోరుకున్నామన్నారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు.జి వి వి కుటుంబ అనుచరుడు మాటూరి రవి బొమ్మ కంటి రవిఆసరి ఎర్రన్న కంది కుమారస్వామిమహమ్మద్ అఫ్జల్ కొంగరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి నవంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, దనుంజయ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రధాన పార్టీలకు

# పంచాయతీ పరీక్ష

సంపాదకీయం

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన ప్రక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ. `లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

## కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌కు

# పాతికేళ్లు..

- నేలరాలిన విప్లవ ధృవ తారలు
- అగ్రనేతల స్మారకంగా పీఎల్జీఏ ఆవిర్భావం
- డిసెంబర్ 2 నుంచి 9 వరకు వారోత్సవాలు
- అటవీ గ్రామాల్లో అలజడి సరిహద్దుల్లో హై అలర్ట్





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

భూమి, భుక్తి, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం, సమ సమాజ స్థాపన కోసం ఆయుధం ఎత్తి అడవి బాట పట్టిన ఆ ముగ్గురు నేతలు నేలకొరిగి రెపటికి పాతికేళ్లు. అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో అన్ని తామై పని చేసిన కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి అలియాస్ శ్యామ్, ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి అలియాస్ మహేష్, ఉత్తర తెలంగాణ కార్యదర్శి శీలం నరేష్ 1999 డిసెంబర్ 2న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా) మంథని నియోజకవర్గంలోని మల్హార్ మండలం కొయ్యూరు అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నేతలు ఒకే ఘటనలో నేల కొరగడం ఆ పార్టీని తీవ్రంగా కుంగదీసింది. సీపీఐ మావోయిస్టు పార్టీ ఈ సంఘటనతో తీరని నష్టాన్ని చవిచూసింది. అయితే కొయ్యూరు మృతవీరుల పోరాటానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) విప్లవోద్యమానికి రక్షణ కవచంగా నిలుస్తోంది.

### విప్లవోద్యమ చరిత్రలో ఆ ముగ్గురు..

దేశ విప్లవోద్యమ చరిత్రలో సాయుధ కమ్యూనిస్టు పోరాట సిద్ధాంతాన్ని ఆ ముగ్గురు నేతలు అగ్రభాగాన నిలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు కు చెందిన నల్లా ఆదిరెడ్డి విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఎమర్జెన్సీలో జైలుశిక్షను సైతం అనుభవించి బయటకు వచ్చిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒక దశలో కేంద్ర కమిటీ కార్యదర్శి గణపతి స్థానానికి ఎదిగారు. ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎంటెక్ చదువుతూ విప్లవాల పోరు బాట పట్టి కేంద్ర కమిటీ సభ్యులుగా ఎదిగారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన శీలం నరేష్ పాలిటెక్నిక్ చదువుతూ పీపుల్స్ వార్ లో చేరారు. కొయ్యూరు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన ముగ్గురు నేతలు కూడా పార్టీ నిర్మాణంలో కీలకంగా పని చేసిన వారే. గెరిల్లా దాడులు, ప్రజాస్వామ్య ఉద్యమ నిర్మాణంలో వీరి పాత్ర అత్యంత కీలకం అని చెప్పాలి. విముక్తి ప్రాంతంగా ప్రకటించే విధానాన్ని ఆదిరెడ్డి ప్రారంభించినట్లు ప్రచారంలో ఉంది.

### అగ్రనేతల స్మారకంగా పీఎల్‌జీఏ ఆవిర్భావం..

కొయ్యూరు ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత ప్రతి ఏటా డిసెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు మావోయిస్టు పార్టీ అమరవీరుల పీఎల్‌జీఏ( పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ గెరిల్లా) వారోత్సవాల నిర్వహిస్తోంది. అగ్రనేతల మరణానంతరం 2000లో డిసెంబర్ 2 నుంచి వీరి ప్రాణత్యాగాలు కీర్తిస్తూ పీఎల్‌జీఏ ఆర్మీని కూడా ఏర్పాటు చేశారు. వీరి త్యాగాన్ని గుర్తించిన పార్టీ వీరి స్మృత్యర్థం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం బేగంపేటలో 2004 నవంబర్ 13న మావోయిస్టులు స్మారక స్థూపాన్ని నిర్మించి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. దీంతో అమరవీరుల త్యాగాలు ఇక్కడ చిరస్మరణీయంగా నిలిచాయి.

### మావోల కదలికలపై అప్రమత్తం..

తెలంగాణ–చత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో మావోల కదలికలు కనిపిస్తున్న దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంతో మావోల కార్యకలాపాలు తగ్గిపోవడంతో అడవుల్లో వారోత్సవాలు జరగడం లేదు. గత పదేళ్ల కాలంలో ఎక్కడా మావోయిస్టుల కదలికలు కన్పించకపోగా ఇటీవలి కాలంలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. దీంతో సరిహద్దు ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టి మావోయిస్టులు తెలంగాణలోకి అడుగుపెట్టకుండా చర్యలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ కూంబింగ్ చేపట్టారు.

### తెలంగాణాను షెల్టర్ జోన్‌గా..

గత కొన్నేండ్లుగా చత్తీస్‌గఢ్‌లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న మావోయిస్టు పార్టీ ఇటీవల అక్కడ నిర్బంధం పెరుగడంతో తెలంగాణాను షెల్టర్ జోన్‌గా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఏడాది కాలంగా తెలంగాణాలోకి అడుగుపెట్టాలనే మావోయిస్టు ప్రయత్నాలను పోలీసులు భగ్నం చేస్తూనే ఉన్నారు. అయితే ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో నవంబర్ 22న అర్ధరాత్రి పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో ఉయిక రమేష్, ఉయిక అర్జున్ అనే ఇద్దరు అన్నదమ్ములైన గిరిజనులను మావోయిస్టులు గొడ్డళ్ళతో అతి కిరాతకంగా నరికి చంపారు. మావోయిస్టుల ఘాతకంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వాజేడు మండల కేంద్రంలో ఒకే రోజు ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు హతమార్చడంతో ఏజెన్సీ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

### వారోత్సవాలపై పోలీసుల అప్రమత్తం..

డిసెంబర్ 2 నుంచి 9వరకు కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్రనేతల త్యాగాన్ని స్మరిస్తూ నిర్వహించే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ పిలుపుతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మావోయిస్టు కదలికలు ఉన్నట్లు సమాచారం ఉండటంతో పోలీసులు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈసారి తెలంగాణాలో పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలియడంతో పోలీసులు అప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభావిత ప్రాంతంలోని రాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్లకు భారీ భద్రత కల్పించారు

### అటవీ గ్రామాల్లో హై అలర్ట్..

పీఎల్‌జీఏ వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు అటవీ గ్రామాల్లో హై అలర్ట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామాల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. కొత్త వ్యక్తులు కనబడితే అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. ముఖ్యంగా చత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి నివాసముంటున్న గుత్తికోయలపై ఓ కన్ను పెట్టారు. గూడేలను తనిఖీలు చేస్తూ అప్రమత్తం చేశారు. యువత విప్లవోద్యమం వైపు మళ్లకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లోని యువకులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లోని గ్రామాలపై నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో టార్గెట్లను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### సరిహద్దు గ్రామాల్లో అలజడి..

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల్లో అలజడి మొదలైంది. ఓ వైపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టులు వాల్ పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు వేస్తుంటే మరోవైపు మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ యువజన సంఘం పేరుతో వాల్ పోస్టర్లు వెలువడంతో అటవీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా వాజేడులో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు వెలువగా, భద్రాద్రి కొత్తగూడెంలో మావోయిస్టులు బ్యానర్లు ఏర్పాట్లు చేసి వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునివ్వడం సంచలనంగా మారింది. ఏక్షణాన ఏం జరుగుతుందోననే ఆందోళన అటవీ గ్రామాల ప్రజల్లో నెలకొంది.

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా

మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజు రోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే

మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ

మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు,

అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా,

సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే

ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడిరచారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్ట్రాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు. ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది కావడం విశేషం. అంతకు ముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30 మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు. ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !

# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం

### కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

వరంగల్ : విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడిరచింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు.

## గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బిఆర్ఎస్ నేతలు

# రాజకీయం చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారు

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి నవంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బిఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారుల పై దాడులకు పాల్పడుతున్నారని గాంధీభవన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆరోపించారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫాంహౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లోని కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవేనని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. వారి కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసిఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ కి కూడా ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతోమంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము,




సౌకర్యాలు పెంచాము, పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ

**ముత్తారం.నవంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో శనివారం రోజున తన యొక్క సిబ్బందితో కుష్టు వ్యాధి అవగాహన నిర్మూలన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో భాగంగా డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 15 వరకు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపులో భాగంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు వారి యొక్క సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలలో ప్రతిరోజు ఉదయము ప్రతి ఇంటిని సందర్శించి వారి ఇంటిలో ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు ఉన్నా,కాళ్లు చేతులు వెళ్ళు ఏమైనా మొద్దు భారీ పోవడం,తిమ్మిర్లు లాంటివి ఉన్నాయా అలాగే ఎర్రని రాగి రంగు లాంటి స్పర్శ లేని మచ్చలు ఏమైనా ఉన్నచో వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని తెలియజేస్తూ ఇలాంటి కుష్టు




వ్యాధికి సంబంధించిన మచ్చలు ఏమైనా ఉన్నచో ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ అవగాహన ర్యాలీలో వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే అంకితం...ఆమె సేవలు ఘనసీయం

- జిల్లా హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే ఆమె అంకితమని...ఆమె సేవలు ఘనసీయమని పెద్దపల్లి జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్థు మేరిని పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణారావు అధ్యక్షతన జరగగా, మల్లేష్ విచ్చేశారు. ప్రతి పాఠశాలలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్థు మేరిని శాలువాలు పూలుమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు కొమురయ్య (రామగిరి), ఇరుగరాళ్ల ఓదెలు( ముత్తారం), దాసరి లక్ష్మి (మంథని), టి.విమల (పాలకుర్తి) హెచ్.ఎం లు తూము శోభన్ రావు,లక్ష్మి, పద్మారాణి,మోసం శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ కవి నూనె రాజేశంకు పరామర్శ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** ఇటీవల సర్జరీ చేసుకున్న కల్వచర్ల గ్రామానికి చెందిన అభ్యుదయ కవి నూనె రాజేశం ను శనివారం రామగిరి పాత్రికేయులు, నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అర్జీ -త్రీ టీబిజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ పీవీ రావు, బుర్ర తిరుపతి గౌడ్, మల్యాల రమేష్, చింతం కిరణ్, నాయకులు ఒర్రె.సురేష్, తన్నీరు.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే !

- సింగరేణి సోషల్ మీడియా మాధ్యమాల క్యూ-ఆర్ కోడ్ లను విడుదల చేసిన - సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని ఈ




సందర్భంగా ఆయన అన్నారు.రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం, వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి మరియు పర్సనల్ జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్. డి.సుభానీ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు సంజీవిని లాంటిది: జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి నవంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ నిధులు సంజీవని వంటిదని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం వివేకానందనగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీకి చెందిన దోరపల్లి శంకర్ కు సీ.ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 57.500 రూపాయల చెక్కును శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, దొరపల్లి పరశురాములు, బొల్లం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

- పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడి చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణానికి చెందిన దళితుడు కట్కూరి సందీప్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, ఇరుగురాల సంతోష్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి పట్టణంలో నివాసముంటున్న కట్కూరి సందీప్ ఇంటిపై గుండారం గ్రామానికి చెందిన ముగ్గురు ముదిరాజ్ కులానికి చెందిన వారు దాడి చేసి సందీప్ ను తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుల దాడితో బాధితుడికి ముక్కుకు తీవ్రంగా గాయం అయ్యిందని అన్నారు. దళితులపై దాడులు జరగకుండా నిందితులపై కఠిన సేక్షన్లను పెట్టు శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరారు. విలేకరుల సమావేశంలో చిలుక ఆనంద్, బాధితుడు కట్కూరి సందీప్, బొంకూరి రాజమల్లు, నూర్ బినా, గౌరమ్మ, మమత, చిలకమ్మ, అరికిల్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రంగపేటలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగపేటలో పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు గ్లాసుల పద్ధతి రూపుమాపడం, మూఢనమ్మకాల నిర్మూలన, గ్రామంలో అంటరానితనం దేవాలయాల్లో, బడిలో మాల మాదిగ కుల లింగ వివక్ష భేదాలు లేకుండా అన్ని కులాల వారు ఐక్యమత్యంగా ఉండాలని సూచిస్తూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్, ఎస్సీ డెవలప్మెంట్ ఇన్చార్జి కుసుమాకర్ రావు,ఆర్ఐ సతీష్, అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# "తెలంగాణ యూత్ డే" గోడ పత్రిక

## ఆవిష్కరించిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి నవంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 03 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సు కు సంబంధించిన గోడ పత్రికను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని 'తెలంగాణ యూత్ డే' గా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించిందని, గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసిందని, లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుందని మండిపడ్డారు. కానీ ఇప్పుడు పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ, ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ప్రభుత్వం ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉందన్నారు. అందులో తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలని, అంతేకాకుండా మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు అవగాహన కార్యక్రమం

## పాల్గొన్నా ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్, నవంబర్30(ది క్రైమ్ న్యూస్):** ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలతో సమావేశమై ప్రైవేట్ విద్యాసంస్థల సంరక్షణ చట్టానికి కృషి చేస్తానన్నారు. 22 ఏళ్లుగా ట్రస్మా సంఘాన్ని స్థాపించి తెలంగాణలో ఉన్న దాదాపు 272 మండలాలు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు తెలిసినవాడిగా పట్టభద్ర సమస్యలపై అవగాహన ఉన్నవాడిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా నాయకుడిలా కాదు సేవకుడినై వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. వేలకోట్ల సంపాదనకో లేక సంపాదించింది కాపాడడానికి రావట్లేదని ప్రజా శ్రేయస్సు కొరకు పట్టభద్రుల సేవ కొరకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రస్మా ఉధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ కరీంనగర్ ట్రస్మా బాధ్యులు ప్రైవేట్ స్కూల్స్ యజమానులు జక్కుల గిరిబాబు, బండ శ్రీకాంత్, సవాసి రాజయ్య, సి హెచ్ వెంకటేశ్వర్లు, ఎల్సమ్మ, కామరాపు చెన్నప్ప, అబ్బుజర్ మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదు లక్షలు కాదు ఐదు రూపాయలియ్యకుండా సంబరాలా

- ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లు - యువ వికాసం పేరుతో దగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే
- ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు శంఖుస్థాపన చేసిండ్లా - అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్‌దే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం పేరుతో విద్యార్థులను దగా చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ విమరించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లోబాగంగా శనివారం ముత్తారం మండలంలో నిరసన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. ఐదు లక్షల కాదు ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. యువ వికాసంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్‌కు శంఖుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా 420హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్‌లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు.





# నేడు మాలల చలో హైదరాబాద్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నేడు డిసెంబర్ 1 మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. పెద్దపల్లిలో శనివారం సింహాగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. సింహగర్జన సభకు ప్రతి మాలలు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు రాష్ట్రంలోని మాలలను ఐక్యంచేసి సభకు తరలి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్, కరీంనగర్ జిల్లా ఇంఛార్జి నల్లాల కనకరాజు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి దశరథం నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా 150 బస్సుల ద్వారా మాలలను తరలిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్, సుదమల్ల అమ్రేష్, కారంగుల రమేష్, పెద్దపల్లి జిల్లా మాల సంఘం అధ్యక్షులు పోతుల వెంకటేష్, ఉపాధ్యక్షులు మద్దెల శీను, మద్దెల రాజయ్య, తదితులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న పెద్దపల్లిలో సి.ఎం. సభ


- 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేత
- సభా ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం

నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** డిసెంబర్ 4 వ తేదీన పెద్ద పల్లిలో నిర్వహించే యువ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పెద్ద పల్లిలో డిసెంబర్ 4 వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై నేడు సాయంత్రం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సి.ఎం.ఓ అధికారి వేముల శ్రీనివాసులు, సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, పెద్దపల్లి కలెక్టర్ హర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువత కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్-%×ు% లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో బాగస్వామ్యమయ్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభం లతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే, వరంగల్, మహబూబ్ నగర్ లో మాదిరిగానే పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

# బాలిక వైద్య ఖర్చులకు రూ. 1.26 లక్షలు విరాళాలు అందించిన ఫేస్ బుక్ మిత్రులు



**ధర్మపురి నవంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** బాలిక వైద్య ఖర్చులకు రూ. 1.26 లక్షలు విరాళాలను ఫేస్ బుక్ మిత్రులు శనివారం అందించినట్లు సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలిపారు. గత కొన్ని నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.26 లక్షలు విరాళాలు అందించి తమ ఔధార్యాన్ని చాటుకున్నారని రమేషు పేర్కొన్నారు. ధర్మపురి పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన గడేవార్ గజానన్ ఓ ప్రైవేట్ సంస్థలో చిరు ఉద్యోగం చేస్తూ, అద్దె ఇంట్లో నివాసం ఉంటూభార్య, కూతురుని పోషిస్తున్నాడు. తమ 9 సంవత్సరాల ఏకైక కూతురు జాగృతి కొన్ని నెలల నుండి బ్లడ్‌క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని, వైద్య ఖర్చుల కోసం గజానన్ తనకు ఉన్న చిన్న స్థలాన్ని సైతం విక్రయించాడు. అయినప్పటికీ వైద్యం కోస తీవ్ర ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి నవంబర్ 3న సహాయార్థం ఫేస్ బుక్ లో పోస్ట్ చేసినట్లు రమేష్ వివరించారు. పోస్టు ను చూసిన దాతలు స్పందించి బాలిక తండ్రి గజానన్ బ్యాంకు ఖాతాకు రూ. 1.26 లక్షలు విరాళాలు అందించారు. వాటిని రమేష్ మంచిర్యాల ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ చేతుల మీదుగా బాలికతండ్రికిపంపిణీ చేయించినట్లుసామాజిక సేవకుడు రమేష్ వివరించారు.


# పరిపాలనను గాలికొదిలేసిన ప్రభుత్వం

## - ప్రతిపక్షాలపై దాడులకే ప్రాముఖ్యత ఇస్తుండ్రు - రేవంత్ సర్కార్‌లో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతోంది
## - పేద బిడ్డలు చదువుకునే పాఠశాలలను బలోపేతం చేయాలి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి అస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ఏడాదైన ఒక విధానం చెప్పడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్‌లలో విద్యార్థులను చేర్పిందుకు రికమండేషన్‌లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్‌లో గురుకులాలు, మోడల్ స్కూల్‌లపై నమ్మకం సన్నగిల్లుతోందని, గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్‌ల్లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం





జరిగిందని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్‌లో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్‌ల బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన బోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సబ్బుని వెంకట్

## - హుజురాబాద్ నియోజకవర్గానికి కార్డియాలజిస్ట్ అవసరాన్ని ప్రభుత్వ తీసుకెళ్లవలసిన బాధ్యత నాయకుల పైన లేదా.. - కార్డియాలజిస్టు లేక ఈ ప్రాంత ప్రజలు మరణించవలసిందేనా ?



**జమ్మికుంట నవంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని శనివారం ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులకు నోచుకోకపోవడం సరికాదన్నారు. ఆస్పత్రిలో గుండె వైద్య నిపుణుడు ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇటీవల మృతి చెందిన అధికార పార్టీ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ కు చెందిన అడ్వకేట్, జర్నలిస్ట్ శ్యామ్.. మైనర్ చెస్ట్ పెయిన్ వల్ల మృతి చెందారని వారికి సరైన సమయంలో తగు ట్రీట్మెంట్ అందినట్లయితే బతికేవారని పేర్కొన్నారు. హుజురాబాద్ తో పాటు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజిస్ట్ ఉండాలని స్థానిక నియోజకవర్గ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్, హన్మకొండ జిల్లా కేంద్రాల నడుమ ఉన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా ఎందుకు అభివృద్ధి చెందడం లేదని అడిగారు. విద్య, వైద్యం ఉపాధి పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య, ఉపాధి ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ వైద్యం విషయమై వ్యవస్థలో నిర్లక్ష్యం వహించడం సరికాదని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం కొట్లాడుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ, కంపెనీల ఏర్పాటు కోసం నాయకులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. సమర్థవంతులైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ఈ విషయమై ఎందుకు వినతి పత్రాలు సమర్పించడం లేదని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అభిప్రాయపడ్డారు.







# పెంచికల్ పేటలో పౌరహక్కుల దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ తెగల జాతులపై గ్రామంలో అంటరానితనం, దేవాలయాల ప్రవేశం, రెండు గ్లాసుల పద్దతి కొనసాగుతుందా, పబ్లిక్ కొలాయిల వద్ద అస్రృశ్యత కొనసాగుతుందా.. ఇలా ఈ అంశాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, ఆర ప్రవంతి, కార్యదర్శి ములుమూరి తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రహీమ్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామీ, భూపెల్లి మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో దంత, రక్త పరీక్షలు

**ముత్తారం.నవంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు రోహిణి ఫౌండేషన్,రైట్ టూ ఓరల్ హెల్త్ సొసైటీ ఫౌండర్ డాక్టర్ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దంత, వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యులు దంత,వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.దంత సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, సమస్యల నివారణ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం అలేఖ్య, సంగీత, ప్రీతి, అమృత, దీపిక, సౌశీల్య, వంశీ, చందన, శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.




# రేపటిలోగా కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పూర్తి కావాలి ఎంపీడీవో గుండె బాబు



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో కుటుంబ సర్వే సంబంధించిన డాటా ఎంట్రీ జరుగుతున్న విధానాన్ని ఎంపీడీవో గుండె బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ అన్ని గ్రామాల కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యు మారేటర్లు, సూపర్వైజర్లు రేపటిలోగా నూటికి నూరు శాతం కుటుంబ సర్వే డాటా ఆన్లైన్ చేయాలని ఆదేశించారు ఎన్యూ మారేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్ వద్దనుండి వారు సర్వే చేసిన కుటుంబ వివరాలను ఆన్లైన్ చేయాలన్నారు లేకుంటే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# మంథనిలో ఘనంగా కార్తీక దీపోత్సవం

## - ప్రత్యేక పూజలు చేసిన దుదిళ్ల శీను బాబు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ సమీపంలో మంథనికి చెందిన సాయిచరణ్ (టింకు) దంపతులు కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల వేద గోష, మధ్య పట్టణ పుర ప్రజల ముందర కార్తీక దీపోత్సవంను భక్తిశ్రద్ధలతో ముగించారు. కనులారా వీక్షించి భక్తులు కనుమయిత్వం పొందారు. అనంతరం శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలో కార్తిక మాస ప్రత్యేక భజన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలోమంథని మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో శనివారం గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిశు, ప్రాథమిక, ఉన్నత విభాగాలలో శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, జూలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుండారం ప్రాథమికొన్నత పాఠశాల, ఆఖిల్ కిడ్స్, స్పందన పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తాము కంఠస్థం చేసిన పద్యాలను పారాయణం చేశారు. మండలస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేయించారు. ఇందులో పాల్గొన్న ఆయా పాఠశాలల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీతా పఠనం ద్వారా మానవ జీవన గమనంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సమితి సభ్యులు వేపూరి రాములు, కాస సత్యనారాయణ, బర్ల శంకర్, బాలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సీఎంగా కొత్త నేత..

మహారాష్ట్ర: మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమి కొత్త సీఎం అభ్యర్థిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఆపద్ధర్మ సీఎం ఏక్ నాథ్ షిండే.. సీఎం ఎంపికపై బీజేపీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ప్రకటించారు. శుక్ర, శనివారాల్లో ఢిల్లీలోనూ, ముంబైలోనూ పలు దఫాలు చర్చలు జరిగాయి. కానీ కొత్త సీఎం ఎవరన్న విషయమై ఒక కొలిక్కి రాలేదు. మహాయుతి కూటమిలో అధిక సీట్లు గెలుచుకున్నందున ప్రస్తుత డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ఉండాలని బీజేపీ ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో కొత్త పేరు తెర మీదకు వచ్చింది. సీఎం పదవి కోసం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రధాన పోటీదారుగా ఉన్నా రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మాదిరిగా బీజేపీ అగ్ర నాయకత్వం ఆశ్చర్యకరంగా మరో నేతను ముందుకు తీసుకు వస్తుందన్న చర్చ వచ్చింది.దేవేంద్ర ఫడ్నవీస్ సారధ్యంలో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడిందని, రాష్ట్ర ప్రజలు చారిత్రక మెజారిటీ అప్పగించారని చెప్పారు.

## సీఎం పర్యటనకు అధికారులు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి - సభా వేదిక పై సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలి - ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం సీఎం వేదిక పైకి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేస్తారని, రాష్ట్ర గేయం వస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, మంత్రుల సందేశం ఉంటుందని, తర్వాత ఎంపిక చేసిన 10 మంది అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ తో7 ఏజెన్సీల ఎంఓయూ , డీ.ఈ.ఈ.టి లాంచ్, సీఎం కప్ ఆవిష్కరణ ఉంటాయని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. సభ వేదిక పై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చిలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి
### డిసెంబర్ 2నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు



**కరీంనగర్ టౌన్, నవంబర్30(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకుసిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి , కరీంనగర్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎదమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా నిర్వహించాలి

**- క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి - క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యని పెంచుకోవాలిల - ఏరియాకి మంచి పేరు తేవాలని - ఆర్.జి-త్రీ జియం నరేంద్ర సుధాకరరావు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:-** కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రో బాల్, స్విమ్మింగ్ పోటీలను ఘనంగా నిర్వహించాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషయిన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10,11 తేది లలో రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం లో నిర్వహించే కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రో బాల్, స్విమ్మింగ్ పోటీలను విజయవంతం చేయాలని రామగుండం-త్రీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కోరారు. శనివారం క్రీడాకారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో వారు మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యని పెంచుకొని ఏరియాకి మంచి పేరు తేవాలని కోరారు, క్రీడాకారుల సమస్యలపై సానుకూలనగా స్పందిస్తూ పరిష్కారానికై హామీ ఇచ్చారు. అలాగే కంపెనీ స్థాయి పోటీలకు తగు ఏర్పాట్లు చేయాలని క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజియం జి.రఘు పతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇంచార్జ్ ఏరియా సెక్యూరిటి అధికారి కోల శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహ రెడ్డి, క్లబ్ సెక్రటరి బి.శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ కె.ఎల్.ఎన్.వి.ప్రసాద్, ఇతర క్రీడల కెప్టెన్లు, సీనియర్ క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం



**మానకొండూర్(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గద్దె వెంకటేశ్వరాచారి శనివారం పదవి విరమణ పొందగా పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వెంకటేశ్వరాచారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని, వెంకటేశ్వరచారి గత 28సంవత్సరాలుగా విద్యాశాఖలోఉపాధ్యాయునిగా సేవలందించి, తమ పాఠశాలలోని విద్యార్థుల ప్రగతికి కృషిచేసి నేడు పదవి విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్న ఉద్యోగనిర్వహణలోతప్పదనిఅన్నారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్సై కె రఘుపతి రెడ్డి

**- ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన అడిషనల్ డీసీపీ, పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ టౌన్, నవంబర్30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ సీసీఎస్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన ఏఎస్సై కె రఘుపతి రెడ్డి, 40 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శనివారంనాడు పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై కె రఘుపతి రెడ్డికి పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**- రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు**





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కాస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు విశ్వేశ్వరరావు .పాఠశాలలోని డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్, వండిన ఆహార పదార్థాలను, కూరగాయలు, బియ్యంను నిశితంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డా.రవీందర్ మరియు డిప్యూటీ వార్డెన్ సరితాబాయి తో విద్యార్థులకు అందించే భోజన మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచి,శుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. తాను స్వయంగా భోజనం చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. తనిఖీల్లో భాగంగా ఆయన వెంట హన్మకొండ జిల్లా డిఇఓ వాసంతి, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఐసీడీఎస్ జిల్లా ఉన్నతాధికారి రమాదేవి, ఎంపీడీవో బాబు ఎంఈఓ రామ్ కిషన్ రాజు, బీసీ సంక్షేమ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేవలం సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్దించింది

## - అధికారం కోల్పోయిన బాధలో ఉనికిని చాటుకునేందుకే దీక్షా దివస్ పేరుతో డ్రామా
## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్ టౌన్, నవంబర్30(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని రేయింబవళ్లు తేడా లేకుండా దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబానికి బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ అస్తిత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అలుగునూరులో కేటీఆర్ మాట్లాడిన మాటలు వింటే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినప్పటికీ అహంకారం తగ్గలేదనేది స్పష్టంగా కనపడుతుందన్నారు.సోనియా గాంధీ ఆనాడు కరీంనగర్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక ఇబ్బందులను అధిగమించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, పార్లమెంట్ లో యుపిఎ ప్రభుత్వం తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో కేసిఆర్ ఎక్కడున్నాడని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ ఏర్పడిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగనిరతితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే,గడచిన పదేళ్లు కేసిఆర్ కుటుంబం గడీలపాలనతో,భావితరాలకు లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందిని ఆరోపించారు. అసలు పేరు అజయ్ రావు ఉండగా రాజకీయ లబ్ధి కోసం ఎన్టీఆర్ మెప్పు కోసం కేసిఆర్ నీపేరు తారక రామారావు అని మార్చి ఆంధ్రాలో చదివించి అమెరికాకు పంపిస్తే తెలంగాణ ఉద్యమం పేరుతో గోతికాడి నక్కలా వచ్చి, ఇతరుల సీటును లాక్కొని నాయకుడివైన నువ్వు, కరీంనగర్ గడ్డ మీద కొచ్చి నీతులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అధికారమిస్తే ఎన్నో కళలుగన్న రాష్ట్రాన్ని బాగుచేయల్సిందిపోయి కుటుంబ పాలనతో ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్ల రూపాయలు దండుకుని నీతులు మాట్లాడితే ఎట్లా కేటిఆర్ అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.ప్రతిపక్ష నేతగా ప్రజలు బాధ్యత ఇస్తే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకోవడం ఏంటని ప్రశ్నించారు.ఉనికిని చాటుకునేందుకు దీక్ష దివస్ పేరుతో అలుగునూరులో ఒక్క రోజు డ్రామా నడిపారని ప్రజలు వీరిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు.గడీల పాలనను గద్దె దించి ఏడాది కాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజా పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని పద్దతి మార్చుకోకపోతే ప్రజలు తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్,జీడి రమేష్,దన్నాసింగ్,పొరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, ఖాజా ఖాన్, శేహెన్న, అమేర్, అష్రఫ్, సుదర్శన్, మాసుంఖాన్, బషీర్, హనీఫ్, ఆంజనేయులు, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్‌కి 349 నూతన కానిస్టేబుళ్ల కేటాయింపు

## - ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయింపు
## - విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు బ్రీఫింగ్ నిర్వహించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ టౌన్, నవంబర్30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు- 150 మంది మహిళలు - 86 కాగా , మరియు ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు- 95 మంది మహిళలు - 18 మంది కేటాయించబడ్డారని కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరేందుకు కమిషనరేట్ లో హాజరయ్యారు.కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ ఉపయోగ పడతాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో, ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాలన్నారు. క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్ తెలిపారు. శనివారం సాయంత్రంలోగా విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ ,ఏ వో మునిరామయ్య, ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐ లు రజినీకాంత్, జానీమియా, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిందేమీ లేదు

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**ముత్తారం.నవంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, కేవలం మహిళలకు ఆర్టీసీ బస్సులతో ఉచిత ప్రయాణం కల్పించి, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పడం సిగ్గు చేటని అన్నారు.ఇక విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.యువ వికాసం పేరుతో విద్యార్థులను దగా చేశారని,ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు బనాయించడం, ఆపై రౌడీలుగా చిత్రీకరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, కేసులకు భయపడబోయేది లేదని అన్నారు. ఎన్నో హామీ ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కేవలం రేవంత్ రెడ్డి సర్కారు్కు దక్కిందని అన్నారు.ఈ నిరసనలతో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ లు నూనె కుమార్, గాదం స్రవంతి-శ్రీనివాస్, నాయకులు తిత్తుల శ్రీనివాస్,చల్ల సమ్మయ్య, పోతిపెద్ది రమణా రెడ్డి, శేరు స్వామి, నరెడ్ల రమేష్, బొమ్మిడి మల్లేష్, సుధాకర్ రావు తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ని విక్షించిన రైతులు





**ఎండపల్లి, నవంబర్ 30(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిశాలపేట రైతువేదికలో నిర్వహించిన రైతు పండగ కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ నుండి లైవ్ ద్వారా మాట్లాడారు. కార్యక్రమనికి స్థానిక రైతులు హాజరై వీడియోని విక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ మహేష్, ఏ ఈ ఓ లు సందీప్, మౌనిక, అలేఖ్య, ఏ ఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ గూడ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ లు పోలోజు శ్రీను, యావ మహిపాల్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ పై అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి

## - నాణ్యత, శుభ్రత లేని నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు
## - రాష్ట్రంలో చాలా చోట్ల కలుషిత ఆహారం తిని అస్వస్థత గురవుతున్న విద్యార్థులు
## - పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లను,హాస్టల్లో వార్డెన్ లను విద్యార్థుల ఆహార భద్రతపై బాధ్యులను చేయాలి.
## - ఆసిఫాబాద్ జిల్లా లో ఆహారం వికటించి చనిపోయిన విద్యార్థికి ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం చెల్లించాలి
## - ఎన్ హెచ్ ఆర్ సి ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి



**రామగిరి (ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడే టీ చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించు కోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు బడిలో అలాగే ఆసిఫాబాద్ జిల్లా లోమధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన చనిపోవడం జరిగింది. బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలు కేవలం ఆహారం వికటించి చనిపోయిన ప్రభుత్వం కేవలం ఒక కమిటీ నీ నియమించి చేతులు దులుపుకొంది కానీ ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి బాద్యుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు ఉద్భవిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హాస్టళ్ళు, గురుకులాలు, మరియు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వారు సక్రమంగా తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు. నిజానికి హాస్టల్లు, గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలి కానీ ఇలాంటి తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు అల్లం లూర్దు మేరీకి సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 30:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేసి శనివారం పదవీ విరమణ పొందిన అల్లం లూర్దు మేరీని స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత దాసరి శివ మాట్లాడుతూ మేరి మేడం పదవి విరమణ బాధాకరమని ఎంతో సహనంతో ఓర్పుతో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ప్రధానోపాధ్యాయురాలిగా పాఠశాలను క్రమశిక్షణతో నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్ నాయకులు ఇల్లందుల సంజీవ్ దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## - మండల అధ్యక్షులుగా చెన్న కుమారస్వామి..



**ఎండపల్లి, నవంబర్ 30(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, ఎన్నికల ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెన పెల్లి సతీష్ కార్యవర్గసభ్యులు ఆధ్వర్యంలో నూతన ఎండపల్లి మండల ఎం ఆర్ పి ఎస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా చెన్న కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మామిడిపల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులుగా చొప్పదండి బుచ్చిలింగయ్య, ముఖ్య సలహాదారుగా మంతెన లక్ష్మణ్, అధికార ప్రతినిధులుగా ఆరెల్లి మహేష్, ఉప్పులేటి మారుతి, ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్, కార్యదర్శులుగా కనుకుట్ల రఘువర్ధన్, ఎనగందులసంతోష్, మంతెన సురేష్, సంయుక్త కార్యదర్శిగా బోయిని పవన్ కళ్యాణ్, కార్యవర్గ సభ్యులుగా దూడ వంశీ, చెన్న ప్రేమ్ సాగర్ లను నియమించడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులకు, నియామకం పట్ల కృషి చేసిన తోటి కార్యవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎం ఆర్ పి ఎస్ ఆశయాలను కొనసాగిస్తానని అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

# వారానికో బాతు గుడ్డు తినండి..!
## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.



## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..



ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుడపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

# వ్యాపారం

## మీ హెూమ్‌లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి ఐదు మార్గాలు



రెపో రేటును స్థిరంగా ఉంచడం ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్ రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. చాలా మంది గృహ రుణ గ్రహీతలు లలో కొంత ఉపశమనం పొందుతారని ఆశించారు. ఆర్బీఐ మీ తగ్గించకపోయినా, మీరు ఈ 5 చిట్కాల సహాయంతో మీ వాయిదాలను తగ్గించుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా 7వ సారి రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. బ్యాంకులు ఆర్‌బిఐ రెపో రేటు ఆధారంగా గృహ రుణాలు, కారు రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. హెూమ్ లోన్ తగ్గించడానికి చిట్కాలు: మీకు మంచి సిబిల్ స్కోర్ ఉంటే, మీరు మీ బ్యాంక్ నుండి గృహ రుణంపై తక్కువ వడ్డీ రేటును పొందవచ్చు. మీ సిబిల్ స్కోర్ కాలక్రమేణా మెరుగుపడుతున్నప్పటికీ, హెూమ్ లోన్‌పై వడ్డీని తగ్గించడానికి మీరు మీ బ్యాంక్‌తో చర్చలు జరపవచ్చు. మీ రుణంపై వడ్డీని తగ్గించడానికి తరచుగా బ్యాంక్ మేనేజర్‌కు తగినంత మార్జిన్ ఉంటుంది. గృహ రుణ ఈఎంఐలను తగ్గించడానికి ఒక మార్గం ఫ్లోటింగ్ వడ్డీ రేటుకు మారడం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెపో రేటును తగ్గించిన తర్వాత మీ కూడా తదనుగుణంగా తగ్గుతుంది. మీరు మీ నెలవారీ తగ్గించుకోవాలనుకుంటే, మీరు మీ లోన్ కాలపరిమితిని పొడిగించవచ్చు. ఇది మీ నెలవారీ హెూమ్ లోన్ తగ్గిస్తుంది. హెూమ్ లోన్ ఈఎంఐని తగ్గించడానికి మరొక మార్గం మీ లోన్‌ని మరొక బ్యాంకుకు పోర్ట్ చేయడం. ఇది మీ నెలవారీ ఈఎంఐని తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. రుణాన్ని పోర్ట్ చేయడంపై, కొత్త బ్యాంక్ తరచుగా తన కస్టమర్లకు తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది. మీ హెూమ్ లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి మీరు ప్రతి సంవత్సరం ఒకటి నుండి రెండు అదనపు ఈఎంఐలను చెల్లించవచ్చు. దీని వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి మీ లోన్ కాలపరిమితి తగ్గుతుంది. రెండవది మీ ఈఎంఐ కూడా తగ్గుతుంది.

## రికార్డ్ బద్దలు కొడుతున్న బంగారం, వెండి ధరలు



చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి.ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. మరోవైపు, బంగారం గురించి మాట్లాడితే, ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు రూ.70 వేలకు చేరుకున్న తర్వాత కూడా, 4 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చైనాలో మెరుగైన తయారీ గణాంకాల కారణంగా, వెండికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో, ఇతర మూల లోహాలకు డిమాండ్ పెరగడంతో, ధరలు పెరిగాయి. వెండి ధరలు ఏ స్థాయికి చేరుకున్నాయో తెలుసుకుందాం. రికార్డు స్థాయిలో వెండి ధరలు: దేశంలోని ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ధరలో భారీ పెరుగుదల కనిపించింది. ధరలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఎంసీఎక్స్ డేటా ప్రకారం.. రానున్న రోజుల్లో వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఎంత పెరిగింది గత వారం ఒక నెల గురించి మాట్లాడుకుంటే దాదాపు 8 శాతం వృద్ధి కనిపించింది. అంటే ఏప్రిల్ నెలలో వెండి ధర రూ.5,982 పెరిగింది. మరోవైపు, గత నెలలో వెండి ధర 9 శాతానికి పైగా పెరిగింది. అంటే ఒక నెలలో వెండి ధరలో రూ.6,892 పెరుగుదల కనిపించింది. గతేడాది చివరి ట్రేడింగ్ రోజున వెండి ధర రూ.75,500గా ఉంది. ఇందులో ఇప్పటి వరకు రూ.దాదాపు రూ.6000 వరకు పెరుగుదల కనిపించింది. అంటే ప్రస్తుత సంవత్సరంలో వెండి పెట్టుబడిదారులకు 7.32 శాతం ఆర్జించింది. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఇక బంగారం విషయానికొస్తే.. ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.70 వేలు దాటింది. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి 10 గ్రాముల బంగారంపై 1300 వరకు ఎగబాకిందంటే ధర ఏ మేరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. బంగారం ధర రూ.71,290కి చేరుకుంది. ఇక నిన్న మార్కెట్ ముగిసిన తర్వాత పది గ్రాముల బంగారం ధర రూ.70,636గా నమోదైంది. ఒక రోజు క్రితం బంగారం ధర పడిపోయి రూ.69,297 వద్ద ప్రారంభమైంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా బంగారం ధర పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో బంగారం ధర కూడా రూ.72 వేల స్థాయిని దాటే అవకాశం ఉంది. బంగారం ఎంత సంపాదించింది? ప్రస్తుత సంవత్సరంలో బంగారం వెండి కంటే ఎక్కువ సంపాదించింది. ఈ సమయంలో బంగారం ధరలో రూ.6673 పెరుగుదల కనిపించింది. అంటే ఇన్వెస్టర్లు బంగారంలో 10 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత నెల రోజులుగా మనం మాట్లాడుకుంటే, ఈ కాలంలో బంగారం ధర రూ.5,059 పెరిగింది. అంటే బంగారం పెట్టుబడిదారులకు 7.70 శాతం లాభాన్ని అందించింది. మరోవైపు, గత వారం లేదా ఏప్రిల్ నెలలో, బంగారం వెండి కంటే తక్కువ సంపాదించింది. ఏప్రిల్ నెలలో బంగారం ధర రూ.2,998 పెరిగింది. అంటే ఈ కాలంలో బంగారం పెట్టుబడిదారులకు 4.43 శాతం ఆదాయాన్ని ఇచ్చింది. చైనా తయారీ రంగం మెరుగుపడిందని హెచ్‌డిఎఫ్‌సి కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా అన్నారు. దీంతో మూల లోహాల ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. స్పాట్ సిల్వర్‌లో కనిపించిన పెరుగుదల సిల్వర్ ఫ్యూచర్లలో అంతగా లేదు. మరోవైపు, రాగి, ఇతర మూల లోహాలలో కూడా పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో వెండికి ఎంత డిమాండ్ పెరిగితే, ధరలు అంతగా పెరిగే అవకాశం ఉంది. చైనా తయారీ రంగం వృద్ధి కారణంగా వెండికి పారిశ్రామిక డిమాండ్‌లో పెరుగుదల కనిపిస్తోంది.

## హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఎప్పుడెప్పుడు రిజెక్ట్ చేస్తారో తెలుసా?

ఈ రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమే. కరోనా తర్వాత చాలా మంది ఆరోగ్య బీమాను తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే చికిత్సకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. ఆరోగ్య బీమా అవసరం. ఇది ఆసుపత్రి ఖర్చుల వల్ల మీరు ఆర్థికంగా చితికిపోకుండా చేస్తుంది. కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి సాధారణ వైరల్ లేదా డెంగ్యూ సోకితే, ఆసుపత్రి బిల్లు 2-3 లక్షలు అవుతుంది. గుండె ఆపరేషన్, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే ఖర్చు రూ.10 నుంచి 15 లక్షలకు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య బీమా లేకపోతే, అప్పుల్లో కూరుకుపోవడం ఖాయం. ఒక్కోసారి ఆరోగ్య బీమా ఉన్నా.. మీరు దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఎందుకంటే బీమా కంపెనీ క్లెయిమ్‌ను చెల్లించడానికి నిరాకరిస్తుంది. ఒక పాలసీదారుగా, మీరు దీనికి కారణాలను తెలుసుకోండి. కొన్ని కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరించవచ్చు.

# పన్ను చెల్లింపు విధానంలో కీలక మార్పులు..

## పాత, కొత్త పన్ను విధానాల మధ్య ప్రధాన తేడాలివే..!


కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25, ఏప్రిల్ 1న ప్రారంభమైనందున పన్ను చెల్లింపుదారులు పాత, కొత్త ఆదాయపు పన్ను విధానాల్లో మధ్య తేడాల గురించి తెలియక పన్ను చెల్లింపుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు విధానాలపై వర్తించే ఆదాయపు పన్ను రేట్లు, స్లాబ్ గురించి తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొత్త ఆదాయపు పన్ను విధానం ఎఫ్‌వై 2023-24 నుండి డిఫాల్ట్ ఎంపికగా మారింది. పన్ను చెల్లింపుదారుల నుంచి వారి ప్రాధాన్య పన్ను విధానం గురించి చురుకైన నిర్ణయం అవసరం. ఈ నేపథ్యంలో కొత్త, పన్ను చెల్లింపు విధానానాల్లో ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ప్రామాణిక తగ్గింపులు గతంలో పాత పన్ను విధానంలో మాత్రమే అందుబాటులో ఉన్న రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్ ఇప్పుడు కొత్త పన్ను విధానంలో కూడా విస్తరించారు. ఇది పన్ను చెల్లింపుదారులు తమ జీతం ఆదాయం నుండి రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షను క్లెయిమ్ చేసుకోవచ్చు. పన్ను రాయితీ పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 7 లక్షల వరకు ఆదాయంపై మొత్తం పన్ను రాయితీ ప్రవేశపెట్టారు. ఇది పాత పాలనలో మునుపటి రూ. 5 లక్షల థ్రెషోల్డ్ కంటే గణనీయంగా పెరిగింది. రూ. 7 లక్షల వరకు




ఆదాయం ఉన్న వ్యక్తులు కొత్త పాలనలో ఎలాంటి పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు ఉంటుంది. పాత పన్ను విధానంలో మినహాయింపులు పాత పన్ను విధానంలో మినహాయింపులు అనుమతించబడతాయి పాత పన్ను విధానంలో, పన్ను చెల్లింపుదారులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి అనేక రకాల తగ్గింపులు, మినహాయింపులు, భత్యాలను ఉపయోగించుకోవచ్చు. సాధారణ పన్ను పొదుపు మార్గాలలో పీపీఎఫ్, యూఎల్ఐపీలు, ఈఎల్ఎస్ఎస్, జీవిత బీమా ప్రీమియంలు, ఈపీఎఫ్ విరాళాలు, గృహ రుణ వడ్డీ, స్టాండర్డ్ డిడక్షన్, ట్యూషన్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, మరిన్నింటిలో పెట్టుబడులు ఉంటాయి. కొత్త పన్ను విధానంలో మినహా యింపులు కొత్త పన్ను విధానం ఎన్‌పీఎస్‌కు విరాళాలు, అద్దె నివాసాల కోసం ప్రామాణిక తగ్గింపులు, రవాణా భత్యాలు వంటి సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. కొత్త పన్ను విధానం జీవిత బీమా ద్వారా వచ్చే ఆదాయం, విద్య కోసం స్కాలర్‌షిప్లు, పదవీ విరమణపై లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, వ్యవసాయ ఆదాయం, అద్దె ఆదాయం, జీతంపై ప్రామాణిక తగ్గింపులతో సహా సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. అయితే కొత్త పన్ను విధానంలో లీవ్ ట్రావెల్ అలవెన్స్, ఇంటి అద్దె భత్యం, స్టాండర్డ్ డిడక్షన్, సెక్షన్ 80సీ, 80డీతో సహా పాత పన్ను విధానంలో లభించే అనేక తగ్గింపులు, మినహాయింపులు కొత్త పాలనలో కవర్ అవవు. సర్‌చార్జ్ రేటు రూ.5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న అధిక నికర విలువ కలిగిన వ్యక్తులకు సర్‌చార్జ్ రేటు 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గుతుంది. సర్‌చార్జ్ ఈ తగ్గింపు వారి ప్రభావవంతమైన పన్ను రేటును తగ్గిస్తుంది. ఈ ఆదాయ బ్రాకెట్లోని వ్యక్తులకు ఉపశమనం అందిస్తుంది. ఉత్తమమైన విధానం ఏంటి? పాత, కొత్త పన్ను విధానాల మధ్య ఎంపిక వ్యక్తిగత ప్రాధాన్యతలు, ఆర్థిక లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. కొత్త పాలనను ఎంచుకునే పన్ను చెల్లింపుదారులు పెట్టుబడులలో ఎక్కువ సౌలభ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా లాక్-ఇన్ పీరియడ్లతో కూడిన సాధనాలను నివారించేందుకు ఇష్టపడతారు. అయితే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకరి ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలతో ఏ పాలన మెరుగ్గా సరిపోతుందో తెలుసుకోవడానికి ఆదాయపు పన్ను కాలిక్యులేటర్‌ను ఉపయోగించడం ఉత్తమం.

# సిబిల్ స్కోర్ విషయంలో అవన్నీ అపోహలే..! సిబిల్ స్కోర్ పెంచే సూపర్ టిప్స్ ఇవే..!

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లోన్లు తీసుకోవడం అనేది సర్వసాధారణమైపోయింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు లోన్లు అందించడానికి సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటాయి. దీంతో ప్రతి వ్యక్తి మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచడం అనేది మొదటి బాధ్యతగా మారింది. రుణాలు తీసుకునే చరిత్రను నిర్మించడంతో మీ క్రెడిట్‌ను చక్కగా నిర్వహించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది సాధారణంగా 300 నుంచి 900 వరకు ఉండే మూడు అంకెల సంఖ్య, ఇది ఒక వ్యక్తికు సంబంధించిన క్రెడిట్ యోగ్యతను ప్రతిబింబిస్తుంది. ఇది మీకు రుణం ఇచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి రుణదాతలు ఉపయోగించే స్కోర్‌గా ఉంటుంది. అధిక స్కోర్ మెరుగైన క్రెడిట్ చరిత్రను సూచిస్తుంది. అలాగే మీ రుణ ఆమోదం, అనుకూలమైన వడ్డీ రేట్ల అవకాశాలను పెంచుతుంది. క్రెడిట్ స్కోర్‌పై అపోహలు మీ క్రెడిట్ స్కోర్‌ని నిర్ణయించడంలో చెల్లింపు చరిత్ర అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి. మీరు క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు మరియు యుటిలిటీ బిల్లులతో సహా మీ బిల్లులను సకాలంలో చెల్లించారని నిర్ధారించుకోవాలి. మీ క్రెడిట్ పరిమితులకు సంబంధించి అధిక క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లను నిర్వహించడం మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.మీ స్కోర్‌ను తగ్గించే ఎర్రర్‌లు లేదా తప్పుల కోసం మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. క్రెడిట్ బ్యూరోతో మీరు కనుగొన్న ఏవైనా వ్యత్యాసాలను గమనించాలి. క్రెడిట్ కార్డ్‌లు, రుణాలు, తనఖాలు వంటి వివిధ రకాల క్రెడిట్‌ల మిశ్రమాన్ని కలిగి ఉండటం మీ క్రెడిట్ స్కోర్‌ను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. అయితే మీ క్రెడిట్ మిశ్రమాన్ని వైవిధ్యపరచడానికి మీకు అవసరం లేని ఖాతాలను తెరవవద్దు. పాత క్రెడిట్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ చరిత్రను తగ్గించవచ్చు, ఇది మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు. సుదీర్ఘ క్రెడిట్ చరిత్రను నిర్వహించడానికి మీరు వాటిని తరచుగా ఉపయోగించకపోయినా పాత ఖాతాలను తెరిచి ఉంచండి. కొత్త క్రెడిట్ కోసం తరచుగా దరఖాస్తు చేయడం వల్ల మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లేదా అధిక మొత్తంలో ఉన్నారని రుణదాతలకు సూచించవచ్చు. మీకు అవసరమైనప్పుడు మాత్రమే క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకోండి. చెల్లించాల్సిన పూర్తి మొత్తం కంటే తక్కువ రుణాలను సెటిల్ చేయడం ఇప్పటికీ మీ క్రెడిట్ నివేదికలో చూపుతుంది. తద్వారా మీ క్రెడిట్ స్కోర్‌పై




ప్రతికూల ప్రభావం చూపవచ్చు. సాధ్యమైనప్పుడల్లా అప్పులు పూర్తిగా చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకోండి. క్రెడిట్ స్కోర్ మెరుగుదలకు చిట్కాలు క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు హాని కలిగించవచ్చు. మీ అందుబాటులో ఉన్న క్రెడిట్‌ని తగ్గించడంతో పాటు క్రెడిట్ చరిత్రను తగ్గిస్తుంది. ఈ రెండూ మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. మీరు మీ క్రెడిట్ నివేదిక లేదా స్కోర్‌ని తనిఖీ చేసినప్పుడు అది సెన్సిటివ్ విచారణగా పరిగణిస్తారు. అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపదు. అయితే రుణదాతల నుండి కఠినమైన విచారణలు మీ స్కోర్‌ను కొద్దిగా తగ్గించగలవు. మీ క్రెడిట్ కార్డ్‌పై బ్యాలెన్స్‌ని కలిగి ఉండటం వల్ల మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడదు. ఇది అధిక వడ్డీ ఛార్జీలకు దారి తీస్తుంది. మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మీ ఆదాయం నేరుగా మీ క్రెడిట్ స్కోర్ లెక్కింపులో చేర్చరు. అయితే కొన్ని రకాల రుణాల కోసం మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేసేటప్పుడు రుణదాతలు మీ ఆదాయాన్ని పరిగణించవచ్చు.

## ఇకపై అమెజాన్‌లో తక్కువ ధరకే వస్తువులు..

# అందుబాటులోకి కొత్త సేవలు..




ఈ-కామర్స్ రంగంలో తనదైన ముద్ర వేసింది ప్రముఖ సంస్థ అమెజాన్. ఎక్కడో అమెరికాలో మొదలైన ఈ సంస్థ నేడు ప్రపంచమంతా విస్తరించింది అంటేనే అమెజాన్ క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే వినియోగదారులకు ఎప్పటికప్పుడు మంచి మంచి ఆఫర్లను ప్రకటిస్తూ యూజర్లను ఆకట్టుకునే అమెజాన్ తాజాగా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టింది. తక్కువ ధరలో వస్తువుల కోసం కొత్త సేవలను ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకు వస్తువులు లభించే మీషో, షాప్సీ గుర్తొస్తాయి. అయితే ప్రస్తుతం అమెజాన్ కూడా ఇలాంటి సేవలనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బజార్ పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఇప్పటికే ఈ యాప్ సైతం అందుబాటులోకి వచ్చింది. రూ. 600లోపు విలువ కలిగిన దుస్తులు, వాచ్‌లు, ఫుట్‌వేర్‌ను అందించడమే లక్ష్యంగా కొత్త వ్యాపార విభాగాన్ని ప్రారంభించినట్లు అమెజాన్ తెలిపింది. ఇందులో తక్కువ ధరకే అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. చీరలు, కుర్తాలు, షర్టులు, టీషర్టులు, చిన్నపిల్లల దుస్తులు, బెడ్‌షీట్లు, డోర్ కర్టెన్స్, హ్యాండ్ బ్యాగులు వంటి అనేక రకాల వస్తువులను ఇందులో అందుబాటులో ఉంచుతారు. దేశం నలుమూలలా ఉన్న మానుఫాక్చరింగ్ హబ్స్ నుంచి సెల్లర్లు తమ ఉత్పత్తులను ఈ బజార్ వేదికగా విక్రయిస్తారు. అందుకే ఇందులో ధర తక్కువగా ఉండనుంది. అలాగే సెల్లర్ల నుంచి ఎలాంటి ఫీజూ వసూలు చేయడం లేదు. అయితే ఈ వస్తువుల డెలివరీకి మాత్రం 4 నుంచి 5 రజులు పడుతాయిని కంపెనీ తెలిపింది. సాధారణంగా అమెజాన్‌లో అయితే ఆర్డర్ చేసిన రెండు రోజుల్లోనే వస్తువులు డెలివరీ అవుతాయనే విషయం తెలిసిందే. షాప్సీ, మీషో వంటి ఈ కామర్స్ సంస్థలకు పోటీనిచ్చేందుకు అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. మరి అమెజాన్ బజార్ ఏ మేర సక్సెస్ అవుతుందో చూడాలి.

## పేటీఎం ద్వారా ఫాస్టాగ్ రీచార్జ్ సాధ్యమేనా..?

## ఈ టిప్స్ పాటిస్తే చాలంటున్న నిపుణులు

ఫాస్ట్‌ట్యాగ్ అంటే టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా టోల్ ట్యాక్స్ చెల్లించేందుకు వీలు కల్పిస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా టోల్ చెల్లింపును తీసుకుంటుంది. నాలుగు చక్రాల వాహనాలు టోల్ బూత్‌ను దాటినప్పుడు వాటి విండ్‌స్క్రీన్‌పై ఉంచిన ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్ ద్వారా ఆటోమేటిక్‌గా టోల్‌ను తగ్గించవచ్చు. ఫాస్ట్‌ట్యాగ్ లేని వ్యక్తులు ఫిబ్రవరి 16, 2021 నుంచి జాతీయ రహదారులపై ఉన్న ప్లాజాల ద్వారా డబుల్ ట్యాక్స్ చెల్లించడం ద్వారా జరిమానా విధిస్తారు. హైవేల్లోని అన్ని టోల్ ప్లాజాల వెలుపల ఉన్న కియోస్కల వద్ద ఎవరైనా తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఎక్కువ మంది వ్యక్తులు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా లేదా పేటీఎం వంటి సేవల్లో ఈ-వాలెట్ల ద్వారా రీఛార్జ్ చేస్తున్నారు. పేటీఎంలో రీచార్జ్ ఇలా మీ పేటీఎం ఖాతాకు లాగిన్ అవ్వాలి. 'రీఛార్జ్ బిల్ చెల్లింపులు' ఎంపికను ఎంచుకోవాలి. 'ట్రాన్సిట్' విభాగానికి క్రిందికి స్క్రోల్ చేయాలి. 'ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్' ఎంపికను ఎంచుకోవాలి. ఎంపికల జాబితా నుండి ఫాస్టాగ్ జారీచేసే బ్యాంకును ఎంచుకోవాలి. మీ వాహనం నంబర్‌ని అందించి, 'ప్రొసీడ్'పై క్లిక్ చేయాలి. రీఛార్జ్ మొత్తాన్ని నమోదు చేసి, 'ప్రొసీడ్' క్లిక్ చేయాలి. అనంతరం చెల్లింపు ఎంపికను ఎంచుకుంటే అది పేటీఎం వాలెట్ బ్యాలెన్స్, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్/క్రెడిట్ ద్వారా కావచ్చు. చెల్లింపు పూర్తయ్యాక మీరు చేసిన చెల్లింపు గురించి నోటిఫికేషన్ పొందుతారు. మార్చి 26న పేటీఎం తన యాప్ ద్వారా నేరుగా ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్‌ను పేటీఎం వాలెట్‌కి లింక్ చేసినప్పుడు వినియోగదారు ప్రత్యేకంగా ఫాస్టాగ్‌కను రీఛార్జ్ చేయడానికి కాకుండా వారి పేటీఎం వాలెట్‌లో బ్యాలెన్స్‌ను నిర్వహించాలి. ఇది అంతర్రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. అలగే వారి ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్‌ను ట్రాక్ చేయడంలో ఒక అవాంతరం నుండి తప్పించుకుంటుంది. పేటీఎంలో ఫాస్టాగ్ కొనుగోలు ఇలా ఫాస్టాగ్ ఖాతా తెరిచి బై హెచ్‌డీఎఫ్‌సీ ఫాస్టాగ్ అని సెర్చ్ చేసి ఎంచుకోవాలి కస్టమర్, వాహన వివరాలను పూరించాలి. చెల్లింపు చేసి, మీ ఇంటి చిరునామాకు హెచ్‌డీఎఫ్‌సీకు ఫాస్ట్‌ట్యాగ్‌ని డెలివరీ అవుతుంది. ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు మార్చి 15లోపు కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌ని మరొక బ్యాంక్ నుంచి పొందాలని సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్‌హెచ్‌ఏఐ ఒక వాహనం, ఒక ఫాస్ట్‌ట్యాగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. బహుళ వాహనాలకు ఒకే ఫాస్ట్‌ట్యాగ్‌ని ఉపయోగించలేరు లేదా ఒక వాహనానికి బహుళ ఫాస్ట్‌ట్యాగ్‌లను లింక్ చేయలేరు. అందువల్ల కేవైసీ ద్వారా ఫాస్ట్‌ట్యాగ్‌ని ధ్రువీకరించాల్సి ఉంటుంది.



## గల్ఫ్ కార్మిక కుటుంబాలకు
# సర్కార్ చేయూత
## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 30( న్యూస్):** గల్ఫ్ కార్మికులసంక్షేమం కోసం ఎన్ ఆర్ ఐ పాలసీ అమలు చేయడం వల్ల కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన ఐదుగురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 25 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు డాక్టర్ సంజయ్ కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమమని అన్నారు. ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం అందుతుందన్నారు. గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల, ఎన్ ఆర్ ఐ సంఘాలు ఈ పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారన్నారు. ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారని అన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యం పెంచిందని, ప్రజా భవన్ లో ఎన్ ఆర్ ఐ సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం 4 ఏండ్ల లో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలం లో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 30 వరకు నిర్వహించే రైతు పండుగలో రైతులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి , నాయకులు బాల ముకుందం, గడ్డం నారాయణరెడ్డి, చెరుకు జాన్, చిర్ర నరేశ్, రాజేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రవీందర్రావు, గుంటి రవి, శ్రీనివాసరావు, శాంతపు రావు, జైరాం సురేశ్ వెంకటేష్ ,రాజు, మోహన్ రెడ్డి ,సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై వర్సిటీలో సమీక్ష
- హాజరైన వీసీ, రిజిస్ట్రార్, ఎమ్మెల్యేలు, ఎంపీ





**వరంగల్ బ్యూరో, (న్యూస్):** వరంగల్‌లోనికాకతీయ విశ్వవిద్యాలయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పరిపాలన భవనం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వీసీ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడా రు. మేం గెలిచిన తరువాత ఎమ్మెల్యేలమంతా కలిసికట్టుగా జిల్లాలో ప్రధానంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించామని అన్నారు. అందులో భాగంగా యూనివర్సిటీలో ఈరోజు సమీక్షనిర్వహించామన్నారు. వచ్చే నెల 23న మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని, ఆ రోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో రావాలని, అనంతరం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామన్ మెస్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## టమాటా లోడ్ వాహనం బోల్తా...



**కోదాడ(రూరల్):** టమాటా లోడ్‌తో వెళుతున్న బొలెరో వాహనం పల్టీ కొట్టిన సంఘటన కోదాడమండలం పరిధిలో చిమిర్యాల క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహ దారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికులు వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు నుంచి జగ్గయ్యపేట రైతు మార్కెట్ కు టమాటా లోడ్తో వెళ్తున్న బొలెరో వాహనం పల్టీ కొట్టింది. ఈఘటనలో బొలెరో వాహనంలో ని టమాటా బాక్సు లన్నీ రోడ్డుపై చిందర వందరగా పడ్డాయి. రోడ్డుపై బొలెరో వాహనం పడటంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికుల పేర్కొన్నారు.

## 14న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి**



**చౌటుప్పల్, వంబర్ 30 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష్ణవి మాట్లాడుతూ డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సత్వర కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం అని తెలిపినారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. రాజీ మార్గం ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అదేవిధంగా ఎక్కువ మొత్తంలో కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరినారు. కక్షిదారులు డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగ చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, కల్చరల్ సెక్రటరీ మొత్తం నరసింహ, కమిటీ సభ్యులు జగతి శేఖర్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకట చలపతి, గంగాదేవి రవీందర్, పరమేష్, చామట్ల జంగయ్య, ఎండి ఖయ్యూం పాషా, శ్రీశైలం, సత్యనారాయణ, రాఘవేంద్ర, సూపరింటెంట్ నరేష్, పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాంపుల నడుమ దారి పంచాయతీ



మాట్లాడుతున్న చీమలపాడు గ్రామస్తులు



పక్క ర్యాంపు వాళ్ళు తవ్విన గోతులు

- మా వైపు నుంచి లారీలు తిప్పొద్దని చీమలపాడు గ్రామస్తుల పట్టు
- హద్దులు దాటారు... గోతులు పెట్టారు.. ఇసుకు తోడారని ఆరోపణ
- పోలీసుల దృష్టికి దారి గొడవ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో రెండు ఇసుక ర్యాంపుల నడుమ దారి గొడవ తలెత్తింది. వీరాపురం ర్యాంపుకు సంబంధించిన లారీలు తమ వైపు నుంచి నడవద్దంటూ చీమలపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు సంఘటన ప్రాంతానికి వెళ్లి ఆరా తీశారు.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** చర్ల మండలంలో ప్రస్తుతం నడుస్తున్న వీరాపురం ఇసుక ర్యాంపు... త్వరలో ప్రారంభం కానున్న చీమలపాడు ఇసుక ర్యాంపు కమిటీల నడుమ దారి వివాదం తలెత్తింది. రెండు ఇసుక ర్యాంపుల వాళ్ళు కలిసి చర్చించుకొని దారి సమస్య పరిష్కరించుకోవాల్సి ఉండగా రెండు గ్రామాల ప్రజలు పంతాలకు, పట్టింపులకు పోవడంతో వివాదం ముదిరి చివరకు దారి పంచాయతీ పోలీసుల వరకు వెళ్ళింది. వివరాలు ఇలా ఉన్నాయి. వీరాపురం ర్యాంపు సంబంధించిన లారీలు చీమలపాడు దారి మీదుగా వెళ్లొద్దని ఆపడంతో ఇసుక లోడింగ్‌కు వచ్చిన వందలాది లారీలు సి. కత్తిగూడెం – కొయ్యూరు గ్రామాల నడుమ మెయిన్ రోడ్డుపై భారీగా క్యూ కట్టి నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుతోంది. రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోకుండా వచ్చిన వాహనాలు లోడింగ్ చేసుకొని వెళ్ళేలా పోలీసులు చర్యలు చేపట్టారు. సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు చీమలపాడు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్య తెలుసుకున్నారు. వీరాపురం ర్యాంపుకు సంబంధించిన రేసింగ్ కాంట్రాక్టర్ ముందుగా తమని సంప్రదించకుండా తమ సరిహద్దు నుంచి లారీలు తిప్పడమే కాకుండా హద్దులు దాటి తమ ర్యాంపు పరిధిలోకి వచ్చినిలువెత్తు గోతులు పెట్టి ఇసుకతోడి అమ్ముకుంటున్నారని చీమలపాడు గ్రామస్తులు మీడియా వద్ద తమ ఆవేదన వ్యక్త చేశారు. వీరాపురం ఇసుక ర్యాంపు లారీలు చీమలపాడు దారి వైపు నుంచి వెళ్లకుండా గ్రామస్థులు అడ్డుకోవడంతో లారీలు రోడ్డుపై నిలపకుండా మరోదారి వైపు మళ్ళించాలని సీఐ రాజువర్మ వీరాపురం ఇసుక ర్యాంపు వారికి సూచించారు. హద్దులు దాటిన ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ వారితో జిపిఎస్ సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని చీమలపాడు గ్రామస్తులకు సిఐ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండు ఇసుక ర్యాంపుల కాంట్రాక్టర్లు చర్చించుకుంటే సమస్య ఈజీగా పరిష్కారం అవుతుందని పరిసర గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వడ్డీతో సహా వస్తుంది..
# గుర్తు పెట్టుకో: నయన

దక్షిణాది సినీరంగంలో నయనతార–ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్–నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. 3సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.






## నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే
# అల్లు అర్జున్



'నన్ను 'ఆర్య'తో స్టార్‌ని చేసింది సుకుమార్. ఈరోజు నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే కారణం సుకుమార్. నా ఎదుగుదలకు కారణం ఆయనే. ఇంత వేడుక జరుగుతున్నా ఆయన రాలేదు. ఇంకా సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఇన్ని డబ్బులొస్తాయి. ఇంత పేరొస్తుంది అని లెక్కలేసుకొని చేసిన సినిమా కాదది. ప్రేక్షకులకు ఓ బెస్ట్ ఇవ్వాలి, గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అని చేసిన సినిమా.

'పుష్ప2' బిగ్గెస్ట్ ఇండియన్ సినిమా అయ్యిందంటే కారణం మీ ఆదరణే.' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. బ్లాక్‌బస్టర్ 'పుష్ప'కు సీక్వెల్‌గా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో బన్నీ మాట్లాడారు. అయిదేళ్ల ప్రయాణం 'పుష్ప'తో స్పెషల్ బాండింగ్ ఏర్పడేలా చేసిందని, బన్నీకి జోడీగా నటించడం, సుకుమార్ లాంటి జీనియస్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని కథానాయిక రష్మిక మందన్నా తెలిపారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు.

## వీరమల్లులో పవన్ బిజీబిజీ



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## రామ్‌చరణ్ సినిమాలో
# మీర్జాపూర్ మున్నాభయ్యా



గ్లోబర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈప్రాజెక్టును నిర్మించను న్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేండు శర్మ కీలక పాత్రల్లో నటించబోతు న్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతు న్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్యా పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేండు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

# అందులోకి నా భార్యను లాగొద్దు..
## -రాజ్‌కుంద్రా



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741